ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
గ్రామ, వార్డు సచివాలయాల శాఖ
ఆటోనగర్, విజయవాడ

# ఆడుదాం ఆంధ్రా


# వాలంటీర్ మొబైల్ యాప్ - విషయ సూచిక

➢ వాలంటీర్లు గ్రామ - వార్డు వాలంటీర్ యాప్ నందు లాగిన్ అయిన అనంతరం ఈ క్రింది చిత్రంలో చూపిన విధంగా "ఆడుదాం ఆంధ్రా" ట్యాబ్ పై క్లిక్ చేయాలి.

➢ "ఆడుదాం ఆంధ్రా" ట్యాబ్ ను క్లిక్ చేసిన అనంతరం కుడివైపు చిత్రంలో చూపిన విధంగా స్క్రీన్ ప్రదర్శితమవుతుంది. వాలంటీరు పేరు, క్లస్టర్ పరిధిలోని మొత్తం సభ్యుల సంఖ్య, సర్వే పూర్తి అయిన సభ్యుల సంఖ్య, సర్వే పెండింగ్ లో ఉన్న సభ్యుల సంఖ్య ప్రత్యేకంగా కనిపిస్తాయి.


➢ ఇప్పుడు పెండింగ్ పై క్లిక్ చేయండి.





**గమనిక :: ఆటలలో పాల్గొనడానికి సభ్యుల యొక్క వయస్సు 15 నుంచి 60 సంవత్సరాల మధ్య ఉండాలి.**


**8 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు వున్న సభ్యులను ప్రేక్షకులుగా పరిగణించాల్సిన అవసరం వుంది.**





➢ క్రింది చిత్రంలో పేర్కొన్న విధంగా ప్రశ్నావళి కనిపిస్తుంది. వయస్సు 15 సంవత్సరాలు ఆపైన అయితే క్రింది విధంగా ఉంటుంది.


➢ క్రింది చిత్రంలో చూపిన విధంగా ప్రశ్నలు కనిపిస్తాయి, అవసరమైన ఆటలను క్లిక్ చేసి సబ్మిట్ బటన్ నొక్కండి.




- 1వ ప్రశ్నలో కనిపిస్తున్న ఆటల్లో పోటీ ఉంటుంది, 2వ ప్రశ్నలో కనిపిస్తున్న ఆటలు పోటీ లేనివి.
- పౌరులు ఆటలు ఆడటానికి ఆశక్తి చూపకపోతే, ప్రేక్షకులుగా పాల్గొనేందుకు 3వ ప్రశ్నను ఎంచుకోవాలి.

➢ 8 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు కలిగి వున్న సభ్యులకు దిగువ ప్రశ్నావళి కనిపిస్తుంది. పౌరుణ్ని ప్రేక్షకుడిగా ఎంచుకున్న అనంతరం సబ్మిట్ బటన్ పై క్లిక్ చేయండి.




NOTE ::

A) 15-60 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి వున్న సభ్యులకు 1,2 మరియు 3 ప్రశ్నలు ప్రదర్శించబడుతాయి.

B) 8 నుంచి 15 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి వున్న సభ్యులకు మరియు 60 సంవత్సరాల పైన వయస్సు కలిగి వున్న సభ్యులకు "ప్రేక్షకులుగా పాలుగొనుటకు పౌరుడికి సమాచారం అందించారా? " ప్రశ్న మాత్రమే ప్రదర్శించబడుతుంది.